భరతమాత ముద్దుబిడ్డ 'ఛత్రపతి శివాజీ'

జయంతి కార్యక్రమంలో పలువురు వక్తలు

కంటోన్మెంట్/ఉస్మానియా యూనివర్సిటీ/సికింద్రాబాద్, ఫిబ్రవరి 19: శివాజీ భారత దేశ చరిత్రలో సువర్ణక్షరాలతో లిఖించబడిన పేరని, ఈ పేరు వింటేనే హిందూ మతం పులకించిపోతుందని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ పేర్కొన్నారు. సోమవారం న్యూ బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్ వద్ద స్వామి వివేకానంద సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమంలో జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ.. మొఘలుల దాడుల నుంచి హిందూమతాన్ని రక్షించిన ఘనత శివాజీకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో వీఆర్ ఆసుపత్రి ఎండీ నందకిశోర్, సంక్షేమ సంఘం అధ్యక్షుడు బి. దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎస్.శ్రీరాజ్ యాదవ్, ప్రకాశ్ యాదవ్, ముత్యాలు, మల్లేష్ యాదవ్, జ్ఞాన్ ప్రకాష్, ముకేశ్ యాదవ్, క్రాంతి, వరప్రసాద్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీలో..

మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఉస్మానియా యూనివర్సిటీలో ఘనంగా నిర్వహించారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ స్టేట్ ఆల్ యూనివర్సిటీస్ కన్వీనర్ జీవన్ మాట్లాడుతూ.. శివాజీ ఇప్పటికీ హిందూ హృదయ సామ్రాట్‌గా నిలిచాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శివాజీ జయంతికి సెలవు ప్రకటించాలంటూ..

ఛత్రపతి శివాజీ జయంతికి సెలవు ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ..ఛత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల నుంచి సనత్‌నగర్ వరకు శోభాయాత్ర నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాల ఆవరణలో శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. శివాజీ జయంతిని జాతీయ సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

సికింద్రాబాద్ నియోజకవర్గంలో..

ఛత్రపతి శివాజీ జయంతిని సికింద్రాబాద్ నియోజకవర్గంలో పలువురు నాయకులు ఘనంగా జరుపుకున్నారు. మాజీ ఎమ్మెల్సీ ఎమ్ రామచంద్రారావు ఆధ్వర్యంలో వారాసిగూడలో ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అదేవిధంగా సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామల హేమ వారాసిగూడలో ఏర్పాటు చేసిన ఛత్రపతి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కరాటే రాజు తదితరులు పాల్గొన్నారు.

వారాసిగూడలో శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ హేమ

అడ్డగుట్ట : అడ్డగుట్ట జీఎం అంజయ్య విగ్రహం వద్ద బీజేవైఎం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మద్దెర్ల శ్యామ్‌సుందర్, శివాజీ, ఉదయ్ కుమార్, రాజేష్, చింటూ, మహేష్, చిరాగ్, నరేందర్, కళావతి, వేణు, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

ఉస్మానియా వర్సిటీ: శివాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఏబీవీపీ నాయకులు

ఉస్మానియా వర్సిటీ: శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ ప్రతినిధులు

బేగంపేట్: జనరల్ బజార్ పాట్ మార్కెట్ గోల్డ్ అండ్ సిల్వర్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ..

కంటోన్మెంట్: న్యూ బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్ వద్ద శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్

బన్సీలాల్‌పేట: బోయిగూడలో శివాజీ చిత్ర పటానికి బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్ టి.రాజశేఖర్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మర్రి పురూరవరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఉమేశ్, నాయకులు తదితరులు

వారాసిగూడలో శివాజీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్సీ ఎమ్ రామచంద్రారావు

స్లాబు నిర్మాణ పనులు పూర్తిచేయండి

ముషీరాబాద్, ఫిబ్రవరి 19: అడిక్‌మెట్ డివిజన్ పద్మకాలనీ నాలా స్లాబు నిర్మాణ పనులు పూర్తి చేయాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఎమ్మెల్యే జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పనులను పరిశీలించారు. వర్షాకాలం లోపు పనులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డిప్యూటీ ఈఈ సన్నీ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యలు పరిష్కరించండి

అడ్డగుట్ట, ఫిబ్రవరి 19 : జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలను స్వీకరించిన సుభాష్ రావును సోమవారం అడ్డగుట్ట బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని డీసీని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో హంసరాజు, నరేందర్, వేణుగోపాల్, శివలిం గం, ఉదయ్ కుమార్, శివాజీ, రాజేష్ పాల్గొన్నారు.

దివంగత ఎమ్మెల్యే సాయన్న యాదిలో..

దివంగత ఎమ్మెల్యే సాయన్న ప్రథమ వర్ధంతి సందర్భంగా రెండో వార్డు సిల్వర్ కాంపౌండ్ డబుల్ బెడ్ రూం ఇండ్ల సముదాయంలో ఆయన విగ్రహం వద్ద పారిశుద్ధ్య కార్మికులకు చీరలను పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నేతలు నరేష్, నయీమ్, రఘురామ్, ధన్‌రాజ్, బాలరాజ్ తదితరులు – కంటోన్మెంట్, ఫిబ్రవరి 19

దివంగత ఎమ్మెల్యే సాయన్న మొదటి వర్ధంతి సందర్భంగా కార్ఖానాలోని క్యాంపు కార్యాలయం వద్ద సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భద్రారెడ్డి, తదితరులు

దుస్తులు పంపిణీ: దివంగత నేత,మాజీ ఎమ్మెల్యే సాయన్న ప్రథమ వర్ధంతిని ఏడో వార్డు మాజీ సభ్యురాలు భాగ్యశ్రీ శ్యాం కుమార్ ఆధ్వర్యంలో లాల్‌బజార్‌లో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కంటోన్మెంట్ పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పర్వేష్‌ఖాన్,రుక్మయ్య,పాండు,దుర్గా ప్రసాద్, ఉమేష్,నితీష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.– బొల్లారం, ఫిబ్రవరి 19

కంటోన్మెంట్ ఒకటో వార్డు బోయిన్‌పల్లిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముప్పిడి మధుకర్ దివంగత నేత,మాజీ ఎమ్మెల్యే సాయన్న వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ యాదవ్,భాస్కర్,పరుశ్‌రామ్,గోపి క్రిష్ణ,సిద్ధు,భరత్ తదితరులు పాల్గొన్నారు.– బొల్లారం, ఫిబ్రవరి 19

పండ్లు పంపిణీ: కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని సోమవారం బేగంపేట్‌లోని దేవనార్ అంధుల పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. బేగంపేట్ కార్పొరేటర్ మహేశ్వరి ఆధ్వర్యంలో విద్యార్థులకు అన్నదానం చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీహరి, బేగంపేట్ డివిజన్ అధ్యక్షులు సురేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు. – బేగంపేట్, ఫిబ్రవరి 19

ఫైనాన్స్ కమీషన్ సభ్యులకు శుభాకాంక్షలు

తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమీషన్ సభ్యులుగా బాధ్యతలు స్వీకరించిన మాలోత్ నెహ్రూ నాయక్, ఎస్ సుధీర్‌రెడ్డిలను విద్యార్థి, నిరుద్యోగ జేఏసీ చైర్మన్, టీపీసీసీ ఎస్టీ సెల్ వైస్ చైర్మన్ భీంరావు నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థి నాయకులు కలిసి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు నామునాయక్, సుధాకర్, బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. – ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 19

విద్యార్థులు పరీక్షలకు భయపడొద్దు

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 19: పరీక్షల ముందు విద్యార్థులు భయాందోళన చెందవద్దని సంగాల పురుషోత్తం మెమోరియల్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సంగాల ఫ్లోరీ సూచించారు. ఆరోగ్యకరమైన ఆహారం, మంచి నిద్ర విద్యార్థులకు పరీక్ష ఒత్తిడిని అధిగమించేందుకు దోహదపడుతుందన్నారు. తమ ఫౌండేషన్ తరపున మహిళల సాధికారత కోసం కృషి చేస్తున్నట్లు వివరించారు. నవోదయ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు నోట్ పుస్తకాలు, స్టేషనరీ, పరీక్షా ప్యాడ్‌లు, జామెట్రీ బాక్సులను ఆమె ఉచితంగా పంపిణీ చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు తెలివిగా వ్యవహరించి, స్థిరమైన స్టడీ అవర్స్‌ను నిర్వహించడం, మధ్యలో విరామం తీసుకోవడం వంటివి చేయాలన్నారు. వారు తాము ఎదుర్కొంటున్న సమస్యల గురించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో చర్చించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

అమీర్‌పేట్, ఫిబ్రవరి 19: బల్కంపేట ఎల్లమ్మ దేవాలయ హుండీ లెక్కింపు సోమవారం జరిగింది. దేవాదాయ శాఖ సికింద్రాబాద్ సహాయ కమిషనర్ కె.సంధ్యారాణి పర్యవేక్షణలో జరిగిన ఈ లెక్కింపులో దేవాలయ ఈవో కుంట నాగరాజు, ఆలయ చైర్మన్ కొత్తపల్లి సాయిబాబాగౌడ్, దేవాలయ పాలక మండలి సభ్యులు ఎ.ప్రభుగౌడ్, ఎం.ఆంజనేయులు యాదవ్, ఎ.పుష్పలత, జి.యాదగిరి యాదవ్, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ పి.శ్రీదేవిలు పాల్గొన్నారు. గత 52 రోజులకు గాను దేవాలయ సాధారణ హుండీల ద్వారా రూ. 51,69,663ల ఆదాయం సమకూరింది. ఇవేకాక ఈ-హుండీల ద్వారా రూ. 3, 82,591ల ఆదాయం వచ్చిన్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. హుండీ లెక్కింపులో యూఎస్ డాలర్లు 211, కెనడా డాలర్లు 10 కూడా ఉన్నాయి.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర

బంజారాహిల్స్: వ్యాపార సంస్థలు, పెట్రోల్ బంకులు, ప్రైవేటు స్కూళ్లతో సహా అన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు కచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ కేఎం.రాఘవేంద్ర సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన కల్పించడంతో పాటు సీసీ కెమెరాల ప్రాధాన్యతను వివరించేందుకు సోమవారం బంజారాహిల్స్ పీఎస్ పరిధిలోని పెట్రోల్ బంకులు, వ్యాపార సంస్థల వద్ద ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర పర్యటించారు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 3లోని టీవీ 9 చౌరస్తా సమీపంలోని పెట్రోల్ బంక్, రోడ్డు నంబర్లు 10, 12లో పెట్రోల్ బంక్‌లలో పరిశీలించగా కొన్ని కెమెరాలు సరిగా పనిచేయకపోవడాన్ని గుర్తించారు. అనంతరం ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర బంక్ నిర్వాహకులతో మాట్లాడుతూ.. వెంటనే పనిచేయని సీసీ కెమెరాల స్థానంలో హెచ్‌డీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తమ వద్దకు వచ్చే కస్టమర్లతో పాటు రోడ్డుమీద నుంచి వచ్చే పాయింట్లను కవర్ చేసుకునేలా ప్రతి సంస్థ సీసీ కెమెరాలు పెట్టుకోవాలని ఆదేశించారు. నేరాలు జరిగినప్పుడు పోలీసుశాఖ సీసీ కెమెరాలతో పాటు వ్యాపార సంస్థల వద్ద ఏర్పాటు చేసుకునే కెమెరాలతో ఉపయోగం ఉంటుందన్నారు.

సమస్యల పరిష్కారానికి నిధులు విడుదల చేయాలి:కార్పొరేటర్

అడ్డగుట్ట, ఫిబ్రవరి 19 : జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగిన సాధారణ సమావేశంలో మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె డివిజన్‌కు సంబంధించి అపరిష్కృతంగా ఉన్న సమస్యలను సమావేశంలో ప్రస్తావించారు. సదరు సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆమె కోరారు.అదేవిధంగా డివిజన్ల వారీగా నిధులను వెంటనే విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న మెట్టుగూడ కార్పొరేటర్ సునీత

పనులు పరిశీలన: బన్సీలాల్‌పేట్‌లోని బీజేఆర్ నగర్‌లో ఏర్పాటు చేస్తున్న డ్రైనేజీ పైపులైన్ పనులు, తాగునీటి కాలువ పనులను కార్పొరేటర్ కే.హేమలత సోమవారం పరిశీలించారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సంధ్య, బీఆర్ఎస్ నాయకుడు కే.లక్ష్మీపతి తదితరులు – బన్సీలాల్‌పేట్, ఫిబ్రవరి 19

బండి సంజయ్ పరామర్శ

చాచా నెహ్రూనగర్‌కు చెందిన బీజేపీ నాయకులు వై.శ్రీనివాస్, వై.సురేశ్‌కుమార్, జర్నలిస్ట్ వై.బలరామ్‌ల తల్లి రాజమణి ఇటీవల మృతిచెందిన విషయం తెలుసుకున్న కరీంనగర్ ఎంపీ బండి సంజయ్, సోమవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. – బన్సీలాల్‌పేట్, ఫిబ్రవరి 19

మేడారంకు బస్సులు: ఓ పక్క మేడారం ..మరోపక్క బస్సుల కొరత..దీంతో నగర ప్రజలు అవస్థలు పడ్డారు. జీహెచ్ఎంసీ పరిధిలో తిరుగుతున్న ఆర్టీసీ బస్సులు మేడారంకు వెళ్లడంతో నగర ప్రయాణికుల తిప్పలు చెప్పలేనివి. సోమవారం సికింద్రాబాద్ బస్‌స్టాప్ వద్ద బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు ఎండలోనే నిలబడి ఇబ్బందులు పడ్డారు.

ప్రజా సమస్యల పరిష్కారమే తమ లక్ష్యం

బండ్లగూడ, ఫిబ్రవరి 19 : ప్రజా సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని పీరం చెరువు కార్పొరేటర్ మాలతీ నాగరాజ్ అన్నా రు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వెస్ట్రన్ కాలనీలో రూ.15లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న పార్కు పనులకు అమె స్థానిక కాలనీ వాసులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ.. వెస్టన్ కాలనీలో పార్కు నిర్మించాలని స్థానికుల విజ్ఞప్తి మేరకు అధికారులతో చర్చించి పార్కు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించడంతో పాటు పార్కు పనులను ప్రారంభించినట్లు తెలిపారు. గతంలో బస్తీలలో రోడ్లు డ్రైనేజీ, విద్యుత్ దీపాల వంటి సమస్యలను పరిష్కరించామని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శాంతయ్య, కాలనీ వాసులు పాల్గొన్నారు.

బేగంపేట్ ఫ్లైఓవర్‌పై డివైడర్‌ను ఢీ కొట్టిన కారు

ఒకరికి స్వల్ప గాయాలు

బేగంపేట్, ఫిబ్రవరి 19: అత్యంత వేగంతో వచ్చిన ఓ కారు డివైడర్‌ను ఢీ కొట్టింది. ఈ ఘటన సోమవారం బేగంపేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. బేగంపేట్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. టీఎస్07 యూఎం 1920 నంబర్ గల ఎలక్ట్రిక్ కారు ఉదయం 5:30 గంటలకు సికింద్రాబాద్ నుంచి గచ్చిబౌలి వైపు వెళ్తున్నది. ఈ క్రమంలో బేగంపేట్ కట్టమైసమ్మ ప్లై ఓవర్ సమీపంలోకి రాగానే కారు డ్రైవర్ నాగ ప్రసన్న నిర్లక్ష్యంగా నడపడంతో కారు డివైడర్‌ను ఢీ కొట్టింది. కారులో ఉన్న హకింపేట్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి గౌతమ్‌కు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న బేగంపేట్ పోలీసులు గాయపడిన గౌతమ్‌ను చికిత్స నిమిత్తం స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ పరారీలో ఉన్నాడని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రంజాన్ మాసంలోగా పనులు పూర్తిచేయాలి

బంజారాహిల్స్,ఫిబ్రవరి 19: త్వరలో ప్రారంభం కానున్న రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఖైరతాబాద్ నియోజకవర్గంలోని మసీదులతో పాటు స్థానిక సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఖైరతాబాద్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి సోమవారం జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీకి వినతిపత్రం అందజేశారు. సీవరేజీ, మంచినీటి సమస్యలు, విద్యుత్‌దీపాలు తదితర సమస్యలను రంజాన్ మాసం ప్రారంభం అయ్యేలోగానే పూర్తిచేసేలా అధికారులను ఆదేశించాలని కోరారు. దీనికి మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించారు.